


చెరుకుతోట కాలనీలో కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న బేర బాలకిషన్, లోకసాని కొండల్‌రెడ్డి



మాదాపూరులో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ జంగారెడ్డి,తదితరులు



ప్రచారం చేస్తున్న మండల మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్



బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## కుర్తాళం పీఠాధిపతి మంత్రోపదేశం



భక్తులకు మంత్రోపదేశం చేస్తున్న సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి

ఆర్కేపురం, నవంబర్ 14 : ఆర్కేపురం డివిజన్‌లోని కుర్తాళం పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి మంత్రోపదేశం చేశారు. జంట నగరాల నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి స్వామివారి భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. శ్రీ శక్తి పీఠాధిస్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామి భక్తులకు ప్రసాదం అందజేశారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ జగద్గురువుల దర్శనం కోసం రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు ఉదయం నుంచి తరలివచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కుర్తాల పీఠ పురోహితులు బ్రహ్మశ్రీ మాచవోలు రమేశ్‌శర్మ, విట్టల్‌శర్మ, హేమంత్‌శర్మ, కిరణ్, శ్రీకాంత అరుణ, సుజాత ఉన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి కృషి

కందుకూరు,నవంబర్ 14 : సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా కార్యాలయంలో సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లిస్తున్నట్లు ఆయన వివరించారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్ రెడ్డి, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, డైరెక్టర్లు సాద పాండురంగారెడ్డి, పొట్టి ఆనంద్, యశోద,అంజమ్మ, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

**మహేశ్వరంలో ...**


మహేశ్వరం, నవంబర్ 14: మహేశ్వరంలో ప్రాథమిక రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతు వారోత్సవాలలో భాగంగా పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేసి రైతు వారోత్సవాలను నిర్వహించారు.

## నాయకులు సహకరించాలి

మహేశ్వరం, నవంబర్ 14: మహేశ్వరంలోని తాసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల పరిశీలకులు రాంకుమార్, శంకర్ గుప్త, పవన్‌కుమార్‌లు మహేశ్వరం అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభ్యర్థుల సందేహాలను పరిశీలకులు నివృత్తి చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని వారు కోరారు.

# సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుంటాం

- కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెబుతాం
- ఇంటింటికీ ప్రచారంలో బీఆర్‌ఎస్ శ్రేణులు



జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన అమీర్‌పేట్, హర్షగూడకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

బడంగ్‌పేట, నవంబర్14: బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపిస్తామని బాలాపూర్ బీఆర్‌ఎస్ నాయకులు తిమ్మని గిరీశ్, వంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల రాజు తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాలనీల్లో ఉన్న ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని వారు ఓటర్లకు వివరించారు. సంక్షేమ పథకాలు రావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్, నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. కోఆప్షన్ రఘునందన చారి, ఆనంద్, మురళి, సురేశ్, రితిన్ రెడ్డి, విజయ్ సురేశ్ తదితరులు ఉన్నారు.

**సబితా ఇంద్రారెడ్డి గెలుపు ఖాయం**

కందుకూరు, నవంబర్ 14 మంత్రి సబితా ఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండల బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ తెలిపారు. మండల పరిధిలోని మాదాపూరులో జంగారెడ్డి, సాయిరెడ్డిగూడలో ఇందిరమ్మ దేవేందర్‌లు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని కోరారు. సర్పంచ్‌లు మంద సాయిలు, మహేశ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి,క్రిష్ణరాం భూపాల్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి,మహేశ్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు ఆనేగౌని సాండు గౌడ్, మాజీ సర్పంచ్ జంగారెడ్డిపాల్గొన్నారు.



పెద్దమ్మ తండాలో మాట్లాడుతున్న లచ్చానాయక్

**ప్రతి పక్షాలను చిత్తుగా ఓడించాలి**

కందుకూరు, నవంబర్ 14 : ప్రతి పక్షాలకు చెందిన అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడు సభావత్ లచ్చా నాయక్ తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి విజయం కోసం పెద్దమ్మ తండాలో చిప్పలపల్లి, దన్నారం, మురళీనగర్. పులిమామిడి,పెద్దమ్మ తండా, దావుద్‌గూడ, తదితర గ్రామాలకు చెందిన యువకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు సమష్టిగా ఉంటూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. యువకులను సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని తెలపారు. యువకుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.మాయమాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచ్ సుమన్ నాయక్,రాజు,ఎలుక మేఘనాథ్‌రెడ్డి,ఆనేగౌని పాండుగౌడ్,యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, మండ ల సోషల్ మీడియా కన్వీనరు బొక్క దీక్షిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం**


మహేశ్వరం, నవంబర్ 14: బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం మహేశ్వరం గ్రామ పరిధిలోని కేబీతండాలో బీఆర్‌ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య ఇతర నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు క్రిష్ణయాదవ్, నాయకులు మునగపాటి నవీన్, కర్నాటి మనోహర్, కటికల మైసయ్య పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం**

ఆర్కేపురం, నవంబర్ 14 : మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి గెలిపించాలని మంగళవారం సరూర్‌నగర్ గ్రామంలోని బాపునగర్, పోచమ్మ బస్తి, చౌడి శివాలయం, కుమ్మరి బస్తీ, రామాలయం పరిసర ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ 10 సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి సబితాఇంద్రారెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బేర బాలకిషన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.



మంత్రి సబితాఇంద్రారెడ్డికి ఓటెయ్యాలని కోరుతున్న బేర బాలకిషన్, బోయిని మహేందర్ యాదవ్;, తదితరులు



కేబీ తండాలో ప్రచారం చేస్తున్న మహేశ్వరం బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు కరోళ్ల చంద్రయ్యముదిరాజ్